# తరగతి గదుల సరిహద్దులు దాటి

- దూరదృష్టితో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో మార్పు

కలల వెంట ఎగరడానికి సాహసించిన ఆంధ్ర ప్రదేశ్ నడిబొడ్డున, మన దార్శనిక నాయకుడు, గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నత విద్యారంగాన్ని తీర్చిదిద్దేందుకు, సమూలమైన మార్పుకు శ్రీకారం చుట్టారు. మన సంప్రదాయ విద్యా విధానంలోని లోపాలను గుర్తించారు. ఒట్టి సైద్ధాంతిక పరిజ్ఞానం డిగ్రీ విద్యార్థుల భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే నమ్మకాన్ని ఇవ్వలేకపోతుందని గుర్తించారు. దశాబ్దాలుగా ఉపాధ్యాయుల నుండి మాత్రమే లభించే జ్ఞానం విద్యార్థులకు డిగ్రీలు అందజేయడానికి మాత్రమే సరిపోతుందని స్పష్టంగా కనిపించింది, అందువల్ల విద్యార్థుల్లో ఎక్కువ మంది సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోలేకపోతున్నారు. ఉపాధిని పొందే విశ్వాసాన్ని అందుకోలేక పోతున్నారు. ఈ విధానాన్ని మార్చాలనే కోరిక, సాంప్రదాయ తరగతి గదికే పరిమితమైన విధానం నుండి బయటికి వచ్చి, ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందగల గ్రాడ్యుయేట్‌లను తయారు చేయడంలో ఆచరణాత్మక కార్యశీలతకు, దూరదృష్టితో నడిపే ఒక గొప్ప ప్రణాళికకు బీజం వేసింది.

ఈ విషయంలో ముఖ్యమంత్రి గారి దార్శనికత చాలా స్పష్టంగా ఉంది. విద్యార్థులు కేవలం సైద్ధాంతిక విజ్ఞానాన్ని పొందడమే కాకుండా పనిచేయబోయే వ్యవస్థలతో భాగస్వామ్యం కావడం, స్వయం పరిశీలన చేయడం ద్వారా అనుభవాన్ని పొందాలని అభిలషించారు. ఈ నేపథ్యంలో, విద్యార్థులకు వాస్తవ ప్రపంచాన్ని చూపించడం, ఉపయోగపడే నైపుణ్యాలను అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో భాగమే ఒక సంవత్సరం తప్పనిసరి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టాలనే ప్రతిపాదన. ఈ 'ఒక సంవత్సరం తప్పనిసరి ఇంటర్న్‌షిప్ ' ని పరిచయం చేయడం వల్ల కోర్స్ వ్యవధి తప్పనిసరిగా పెరుగుతుంది. నేను central statuatory bodies కి వెళ్లాను కానీ ఒక సంవత్సరం తప్పనిసరి ఇంటర్న్‌షిప్‌లను అమలు చేయడానికి, కోర్స్ వ్యవధిని పెంచడానికి మా ప్రణాళికను ఆమోదించడానికి UGC మరియు AICTE ఇష్టపడలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఈ విధానాన్ని అనుమతించడానికి ఆ సంస్థలు విముఖత చూపాయి.

ఈ చట్టబద్ధమైన సంస్థల నుండి ఎదురైన విముఖత గురించి తెలుసుకున్న గౌరవనీయ ముఖ్యమంత్రి గారు నవంబర్ 2019లో.. తప్పనిసరి ఇంటర్న్‌షిప్, నైపుణ్యాభివృద్ధి పెంపుదలకు సంబంధించిన ప్రణాళికను అమలు చేయడానికి ప్రత్యామ్నాయ విధానాలను గుర్తించాలని Andhra Pradesh State Council of Higher Education (APSCHE)ని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా, APSCHE ఇప్పటికే ఉన్న పాఠ్యాంశాల్లో ఇంటర్న్‌షిప్‌లను చేర్చడానికి సమగ్ర వ్యూహాన్ని రూపొందించింది, 3 విభిన్న దశలుగా ప్రణాళికను విభజించింది: రెండు నెలల కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్, రెండు నెలల స్వల్పకాలిక ఇంటర్న్‌షిప్ మరియు ఆరు నెలల దీర్ఘ కాలిక ఇంటర్న్‌షిప్. మారుతున్న వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలను అందిపుచ్చుకోవలసిన అవసరాన్ని గుర్తించింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి. ప్రపంచ స్థాయి కోర్సులను నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగం చేయడం, ఆన్‌లైన్ విద్య ద్వారా కూడా నిరంతరం నేర్చుకునే వెసులుబాటును కల్పించడం, అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను సవరించాలని నిర్ణయించుకుంది. అంతేగాక దేశంలో మొదటిసారిగా 10 నెలల తప్పనిసరి ఇంటర్న్‌షిప్‌లను ప్రవేశపెట్టింది. విద్యావ్యవస్థను పటిష్టమైన విధానాలతో పునర్వ్యవస్థీకరించారు.

భారత ప్రభుత్వం 2020 నాటి జాతీయ విద్యా విధానం (NEP)ని రూపొందించడానికి ముందే ఈ మార్పుకు సంబంధించిన పునాది ఆంధ్రప్రదేశ్లో పడింది. ప్రపంచాన్ని స్తంభింపజేసిన కరోనా మహమ్మారి కమ్మేసిన కాలంలో, ప్రపంచం లాక్డౌన్లో ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి విద్యా ప్రణాళిక విషయంలో ముఖ్యమంత్రి గారితో విస్తృతమైన సంప్రదింపుల జరిపింది. కమ్యూనిటీ ఎంగేజ్మెంట్, తప్పనిసరి ఇంటర్న్షిప్లు, ఆన్లైన్ ఎడ్యుకేషన్, 30% స్కిల్ కోర్సులు, ఫ్లెక్సిబుల్ కోర్సులు, మల్టిపుల్ ఎంట్రీ మరియు ఎగ్జిట్ వంటి ముఖ్యమైన ఫీచర్లతో కొత్తగా రూపొందించిన పాఠ్యాంశాలను 2020-21 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడానికి ఉన్నత విద్యా మండలి సంసిద్ధమయింది.

భారత ప్రభుత్వం జూలై 29, 2020న National Education Policy (NEP) ఆవిష్కరించింది. APSCHE కొత్తగా రూపొందించిన పాఠ్యాంశాలను ఆగస్టు 2020లో అమలు చేసింది. మేము అమలు చేయదలచుకున్న ప్రణాళిక ఒక నెలలోపు అమలు చేయబడి, ప్రజాదరణ పొందింది. విద్యా విధానంలో పడుతున్న అపోహలను తొలగించడానికి ఇదే కీలకం అయ్యింది. మా పాఠ్యప్రణాళిక రూపకల్పన పది నెలలకు పైగా విస్తృతమైన సంప్రదింపుల ఫలితంగా ఏర్పడింది. ఇది ఆలోచనాత్మక ప్రక్రియగా గట్టి ప్రయత్న వల్లే జరిగింది.

మా ప్రయత్నాలను కేవలం NEPతో అనుసంధానం చేయడం కంటే, విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించాలనే గౌరవ ముఖ్యమంత్రి గారి లక్ష్యాన్ని సాకారం చేయడంపై మా ప్రాథమిక దృష్టి కేంద్రీకరించాం. పాఠ్యప్రణాళిక తయారీ ఒక కాకతాళీయమైన పనిగా భావించలేదు. ఆంధ్రప్రదేశ్ విద్యా నమూనాను పునర్నిర్వచించటానికి ఉద్దేశపూర్వకంగా తీసుకున్న చొరవ. మా పాఠ్యాంశాలను ప్రత్యేకంగా గుర్తించగలిగిన విషయం ఏమిటంటే, ముఖ్యమంత్రి గారి దూరదృష్టిని అర్థం చేసుకునే ప్రక్రియలో, కొత్తగా రూపొందించిన పాఠ్యాంశాలు NEP 2020కి బలం చేకూర్చడం మాకు సంతోషం కలిగించే అంశం. మేము కొత్తగా రూపొందించిన పాఠ్యాంశాల్లో 80% అంశాలు NEP 2020లో భాగంగా ఉండడం ఒక విచిత్రం. మేము కొత్తగా రూపొందించిన పాఠ్యాంశాలకు అదనంగా NEP 2020లో 4 సంవత్సరాల ఆనర్స్ డిగ్రీ ప్రోగ్రామ్ ఉంది. ఆ విధంగా NEP 2020ని దేశంలో అమలు చేసిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించింది. ఈ విధానంతో, విద్యార్థులు విద్యా విషయాలను ఎంచుకోవడంలో సంవత్సరాల తరబడి కాలాన్ని వృధా చేయనవసరం లేదు. ఇప్పుడు వారి అభిరుచులకు అనుగుణంగా వివిధ విభాగాల నుండి సబ్జెక్టులను ఎంచుకునే పరిమితులను విశాలం చేసుకున్నారు, ఆర్ట్స్ విద్యార్థి సైన్స్లో పరిశోధన చేయడానికి లేదా సైన్స్ విద్యార్థి ఆర్ట్స్ లో ప్రావీణ్యత సంపాదించడానికి ఈ విధానం బాగా పనిచేస్తుంది.